


హామీలు.. అరచేతిలో స్వర్గమేనా..!

సూపర్ సిక్స్ హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ప్రజల డిమాండ్

నేను మారిన మనిషిని.. సంక్షేమమే నా ధ్యేయం.. మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా.. ఇవన్నీ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు చెప్పిన మాటలు. పైగా బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ పేరిట సూపర్ సిక్స్ హామీలు ప్రకటించారు. దీంతో ప్రజలు కూడా నిజంగా చంద్రబాబు మారిపోయాడేమోనని అండగా నిలిచారు. జగన్ మోహన్‌రెడ్డి కంటే మెండుగా పథకాలు ఇస్తాడని ఆశించి ఓట్లు వేసి గెలిపించారు. తీరా ముఖ్యమంత్రి అయ్యాక చంద్రబాబు పాత స్వరూపం మొత్తం బయిటకొచ్చేస్తోంది. అధికారం చేపట్టి రేపటికి వంద రోజులవుతున్నా ఇంతవరకు సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు. పైగా పథకాలు చూస్తుంటే భయమేస్తోంది.. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని ప్రకటనలు చేస్తుండడంతో హామీల అమలుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఇచ్చిన హామీ ప్రకారం పథకాలు ఇచ్చి తీరాల్సిందేనని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

– విజయనగరం/నెల్లిమర్ల నెట్‌వర్క్

అన్నదాతకు అప్పులే గతి



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏటా సీజన్ ఆరంభంలోనే రైతుభరోసా నగదు లబ్ధిదారుడి బ్యాంక్ ఖాతాకు జమయ్యేది. ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులవుతున్నా ఇంతవరకు సాయం అందలేదు. ఇటీవల విడుదలైన పీఎం కిసాన్ దుక్కుల సమయంలో ఎంతో ఉపయోగపడింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా సాయం అందిస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేసి మరీ సాగు చేపట్టాల్సి వస్తోంది.

– ఎస్ . గౌరి, మహిళా రైతు, పూసపాటిరేగ

ఎదురుచూస్తున్నాం..



సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామన్న కూటమి నాయకులు ప్రకటించారు. అధికారంలోకి వచ్చి వంద రోజలవుతున్నా పట్టించుకోలేదు. మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై కనీసం చర్చ కూడా జరగలేదు. ఇచ్చిన హామీ మేరకు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుంటే నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇవ్వాలి.

– పి.అఖిల, విజయనగరం.



ఎన్నికల సమయంలో విజయనగరం ఎమ్మెల్యే అధితి హామీ

ఉత్తుత్తి పథకాలు ఎవరి కోసం ..



ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ప్రయాణం ఉచితమని టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత దానిపై ప్రస్తావనే లేదు. ఎన్నికల్లో లబ్ధి కోసం మహిళలను మోసం చేసి ఉత్తుత్తి హామీలు ఇవ్వడం కరెక్ట్ కాదు.


– బత్తుల స్వర్ణ, భోగాపురం, విజయనగరం జిల్లా

తక్షణమే చెల్లించాలి



ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, అంతవరకు నిరుద్యోగ యువతకు రూ. 3 వేలు చొప్పున భృతి ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నాయకులు నిరుద్యోగ భృతి ఇచ్చి యువతకు న్యాయం చేయాలి.

– నల్లపాత్రుని పుష్ప, నిరుద్యోగి, పూసపాటిరేగ



మహిళకు నెలకు రూ.1500 సాయం



నియోజకవర్గం	లబ్ధిదారులు	పొందాల్సిన లబ్ధి (సుమారు)
విజయనగరం	47,217	రూ.70.82 కోట్లు
నెల్లిమర్ల	96,342	రూ.14.45 కోట్లు

అన్నదాతా సుఖీభవ



నియోజకవర్గం	లబ్ధిదారులు	పొందాల్సిన లబ్ధి (సుమారు)
విజయనగరం	5,500	రూ.11 కోట్లు
నెల్లిమర్ల	32,533	రూ.65.66కోట్లు



తల్లికి వందనం



నియోజకవర్గం	లబ్ధిదారులు	పొందాల్సిన లబ్ధి (సుమారు)
విజయనగరం	45,656	రూ.68.48 కోట్లు
నెల్లిమర్ల	20,509	రూ.30.76 కోట్లు

నిరుద్యోగ భృతి



నియోజకవర్గం	లబ్ధిదారులు	పొందాల్సిన లబ్ధి (సుమారు)
విజయనగరం	87,413	రూ. 26.22 కోట్లు
నెల్లిమర్ల	19,842	రూ. 5.95 కోట్లు



మహిళలకు ఉచిత బస్సు

నియోజకవర్గం	లబ్ధిదారులు (సుమారు)
విజయనగరం	1,57,600
నెల్లిమర్ల	1,01,857



గ్యాస్ సిలిండర్లు

నియోజకవర్గం	లబ్ధిదారులు (సుమారు)
విజయనగరం	87,413
నెల్లిమర్ల	95,172

వైఎస్సార్‌సీపీ హయాంలో అన్ని వర్గాల వారికీ భారీగా లబ్ధి...

నెల్లిమర్ల నియోజకవర్గం

రైతుభరోసా పథకం

సంవత్సరం	రైతులు	నగదు
2019-20	25,394	రూ.34.28 కోట్లు
2020-21	30,638	41.36
2021-22	30,426	41.08
2022-23	30,954	42.20
2023-24	32,533	రూ.43.83 కోట్లు

అమ్మఒడి పథకం

సంవత్సరం	విద్యార్థులు	నగదు
2019-20	27,551	రూ.41.32 కోట్లు
2020-21	27,189	40.78
2021-22	26,219	38.59
2022-23	20,509	రూ. 29.00 కోట్లు

రైతు భరోసా



నియోజకవర్గం	లబ్ధిదారులు	చేకూరిన లబ్ధి
విజయనగరం	5,500	రూ. 7.42 కోట్లు
నెల్లిమర్ల	32,533	రూ. 43.83 కోట్లు

కూటమి ప్రభుత్వంలో పథకాలు అందుకోవాల్సిన లబ్ధిదారులు

ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు

మండలం	కనెక్షన్లు
పూసపాటిరేగ	2005
డెంకాడ	10,952
నెల్లిమర్ల	64,500
భోగాపురం	17,715

ఇంటికో ఉద్యోగం , నిరుద్యోగ భృతి

మండలం	నిరుద్యోగులు
పూసపాటిరేగ	5200
డెంకాడ	4800
నెల్లిమర్ల	5172
భోగాపురం	4670

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

బీసీ మహిళలు	73, 212
ఎస్సీ	14,605
ఎస్టీ	1, 500
ఇతరులు	12,440
మొత్తం	1,01, 857

మహిళలకు ప్రతి నెలా 1500

బీసీ మహిళలు	68, 540
ఎస్సీ	15,200
ఎస్టీ	1602
ఇతరులు	11,000
మొత్తం	96,342

తల్లికి వందనం

నెల్లిమర్ల నియోజకవర్గంలో చదువుతున్న విద్యార్థులు : 20,509

అన్నదాత సుఖీభవ

నియోజక వర్గంలో రైతుల సంఖ్య: 32,533



అమ్మఒడి

నియోజకవర్గం	లబ్ధిదారులు	చేకూరిన లబ్ధి
విజయనగరం	23,114	రూ.34.50కోట్లు
నెల్లిమర్ల	20,509	రూ.29 కోట్లు

బాబు..ఏదీ జవాబు?

మూడు సిలిండర్లు ఇవ్వాల్సిందే..



2024 ఎన్నికలకు ముందు కూటమి నేతలు ప్రకటించిన హామీ ప్రకారం ప్రతి ఏడాదీ మూడు గ్యాస్ సిలిండర్లు తప్పనిసరిగా ఇవ్వాల్సిందే. అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటినా సూపర్ సిక్స్ అంటూ ప్రకటించిన హామీల గురించి ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోకపోవడం దారుణం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.

– కె.రామయ్యమ్మ, రాకోడు గ్రామం

ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడు...?



అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సదుపాయం కల్పిస్తామని ఎన్నికలకు ముందు ఊదరగొట్టిన కూటమి ప్రభుత్వం ఆ దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలి. పక్క రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాయి. చంద్రబాబు నాయుడు కూడా త్వరగా ఉచిత బస్సు ప్రయాణం హామీ నిలబెట్టుకోవాలి.

– జి. అప్పలకొండ, విజయనగరం.

ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాం



తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున ఇస్తామన్నారు. ఆ హామీతో ఎంతో సంతోషపడ్డాం కాని ఇప్పటివరకు పథకంపై ఎటువంటి ప్రకటన చేయలేదు.

– మజ్జి స్వాతి, గృహిణి, సతివాడ గ్రామం

అన్నదాతకు అండగా నిలవాలి..



పది మందికి పట్టెడన్నం పెట్టే అన్నదాతకు ఇచ్చిన హామీ నెరవేర్చడంలో చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం నటిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ప్రతి ఏడాదీ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందుగానే రైతుభరోసా పేరిట నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేసింది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతులకు ప్రతి ఏటా రూ.20,000 ఇస్తామని ప్రకటించి, ఆ హామీ అమలుకు మీనమేషాలు లెక్కిస్తోంది. ఇచ్చిన హామీ ప్రకారం మొదటి ఏడాదికి సంబంధించిన మొత్తం రైతుల ఖాతాల్లో జమ చేయాలి.

– గనివాడ రమణ, కోరుకొండ గ్రామం